# వింత వ్యక్తిత్వం

రచన:
శ్రీ ఎ. భాస్కర్

ధైర్యం అనేది ప్రతి వ్యక్తిలో వుంటుంది. కాని, అన్ని విషయాల్లో వుంటుందనేది సమంజసం కాదు.

ముఖ్యంగా ప్రేమకోసం ధైర్యం చేయాలంటే కొంత జీవితానుభవం వుండాలి. లేకపోతే లాభంలేదు.

రాజు ఎదురింటి కమలను చూచి లేనిపోని వాంఛలను పత్రికలూ, పుస్తకాలు ద్వారా కొని తెచ్చుకునేవాడు. ప్రేమంతా చూపుల్లోనే ఒలకబోసుకునేవాడు. పలకరించి, ఆనందాన్ననుభవిద్దామన్న అభిలాష వున్నప్పటికి తను రూమ్ తీసుకున్న కొత్తరోజుల్లో తనకి రూమిచ్చిన యింటివారికీ, ఆ ఎదురింటివారికీ ఏమో పేచీలు వచ్చి-వాళ్లూ, వాళ్లూ పట్టిన కుస్తీపట్లు గుర్తుకొచ్చి, ఆ అభిలాషను అరికట్టిస్తుంటాయి - పాపం!

పరీక్షలు దగ్గరకొస్తున్నాయి. చదువు మాత్రం సాగడం లేదు. పరీక్ష ఫేలవుతానేమో అన్న బెంగవల్లా; కమలా వ్యామోహం వల్లా రాజు ఆరోగ్యమే చెడే పరిస్థితి వచ్చింది. అందుకని, ఎందుకైనా మంచిది - ఇంటికి వెళ్ళి వారం పదిరోజులు వుండి వద్దాం అనే ఉద్దేశంతో డబ్బు పంపించమని వాళ్ళ నాన్నకి ఉత్తరం వ్రాసి పడేశాడు రాజు.

డబ్బుపంపి నెల కాకముందే మళ్ళీ డబ్బు పంపమని, కొడుకు ఉత్తరం వ్రాయడంతో. ఏం కొంప మునిగిందో అని రామయ్యే బయలుదేరి వచ్చాడు వెంటనే.

* * *

పరిపాటైన బాధతో రాజు, పువ్వులు అమ్మేవాడితో బేరం చేస్తున్న కమలని, చూస్తూన్న సమయంలో రిక్షా దిగిన రామయ్య—'మూడణాలకంటే ఎక్కువకావాలా? అసలు బేడే నేనెప్పుడూ యిచ్చేది - తెలుసా?' అని ఒక్క కసురుతో రిక్షావాడిని సాగనంపాడు.

ఉత్తరం పత్తరం లేకుండా హఠాత్తుగా అవతరించిన తండ్రిని చూడగానే రాజుకి పైప్రాణాలు పైకే పోయినంత పనైంది. అందులో తాను చూస్తున్న దెవరినో తండ్రి ఓరగంటితో చూస్తూ లోనకు రావడం రాజుకి మరీ భయం పుట్టించింది.

'భోంచేశావా, నాన్నా?' అన్నాడు మెల్లగా, ఏమీ తోచక బుర్ర గోక్కుంటూ రాజు.

లేదని ముక్తసరిగా జవాబిచ్చి, 'నీ ఆరోగ్యం బాగా లేదా? అలా వున్నావేం మరి? డబ్బు పంపమన్నావు. మళ్ళీ యింతలోనే—ఏం కథ?' అన్నాడు వెటకారంగా రామయ్య.

'ఏమో నాన్నా, నాల్గయిదురోజుల్నుంచీ జ్వరం విడవకుండా ప్రొద్దుటా, సాయంత్రమూ వస్తోంది' అన్నాడు రాజు, సమయానికి తోచిన అబద్ధం ఆడేస్తూ.

'అలాగా! అయితే, సెలవు పెట్టి రా. వెళ్దాం యింటికి,' అన్నాడు రామయ్య గంభీరంగా.

'భోజనం చెయ్యవూ?'

'ఇప్పుడే కాఫీ త్రాగాను గాని, ముందు నీపని ముగించుకురా—పోయి.'

మారు మాట్లాడకుండా మెల్లగా బయటకు జారుకున్నాడు రాజు.


వాసు ట్రేడింగ్ కంపెని
మద్రాసు & మధుర.

VASU TRADING COMPANY
DIRECT IMPORTERS & DEALERS OF AROMATIC CHEMICALS, PERFUMERY & ALLIED PRODUCTS.
No. 116, NYNEAPPA NAICKEN ST., MADRAS-3
*Branch* :— 7-8, MEENAKSHI KOVIL ST., MADURAI-1.

కొడుకలా వెళ్ళాక రామయ్యకు ఏమీ తోచక ఆ గదిలో అమూలా యీమూలా కుప్పలుకుప్పలుగా పడివున్న పాకెట్ సైజ్ నవలలు తిరగేస్తూ కాలక్షేపం చెయ నారంభించాడు.

'ఏకొట్టుమీదచూచినా ఈపుస్తకాలేగదా! ఎందుకు వేస్తారో యీ పాడు బొమ్మలిలా-ఛీ! అందుకనే యీ కాలం కుర్రాళ్లంతా యిలా చెడిపోతున్నారు' అనుకుంటూనే అర్ధనగ్నంగావున్న అమ్మాయి బొమ్మ అట్టమీద గల ఒక నవల అందుకుని చూచాడు రామయ్య.


'ఏమిటీ? మొదటి రాత్రా?' ఇటువంటి పుస్తకాలు దగ్గరుంచుకుని స్కూలు చదువు యింకేం చదివేడుస్తున్నట్టు వీడు?' అనుకుంటూనే ఆ పుస్తకం పేజీలు తిరగెయ్య సాగాడు రామయ్య.

ఆయనలా కొన్ని పేజీలు త్రిప్పేసరికి, ఆ పుస్తకంలో పావుతావు తెల్లకాగితం ఒకటి మడతలు పెట్టబడి కనిపించింది. రామయ్య మానవ సహజ కౌతుకంతో ఆ కాగితాన్ని మడతలు విప్పిచూచాడు. తీరా, చూస్తే-అదొక ఉత్తరం. రాజుకి వ్రాయబడింది!

'ప్రియమైన నా రాజా!' అని ప్రారంభించబడ్డ ఆ ఉత్తరాన్ని చూడగానే రామయ్యకు ఆత్రం ఎక్కువైంది. వెంటనే ఆ లేఖని ఆద్యంతమూ చదివేచూశాడాయన.

ఆ లేఖ చదువుతూంటేనే ఆయన ఒళ్లు కంపరమెత్తిపోయింది. అది చదవడం ముగియడమాలస్యంగా ఆయన దిగ్గన లేచాడు. పగబట్టిన పాము బుస్లా

తన కుటుంబానికంతకూ....
'ఓవోమాల్ట్'
శ్రేష్ఠమైన ఆహారమని
ప్రియమైన తల్లికి తెలుసును.




ఓవోమాల్ట్ లేబరేటరీ.,
శేలం జంక్షన్—శేలం-5.

"వెల్‌కమ్" ఇది ప్రపంచ సుస్వాగత చిహ్నము!!
TRADE MARK
బనియన్లు కెల్లా,
'వెల్‌కమ్ బనియన్లు'
మీ బంధువులకు ఎప్పుడూ సుస్వాగతమిస్తుంటాయి.
చిరకాల మన్నికకూ - అందానికీ ప్రసిద్ధిచెందినవి.
వెల్‌కమ్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు (S.I.)

రూపొందిన ఉచ్ఛ్వాస నిశ్వాసాలతో, కళ్లెర్ర చేసుకొని రూమ్‌కి తాళం వేయకుండానే బయటికొచ్చేసి, పెద్దపెద్ద అంగలతో తిన్నగా యెదురింట్లోకి జారబడ్డాడాయన.

ఆ యెదురింట్లో కమల తండ్రి సుబ్బారావు అప్పుడే భోంచేసి వచ్చి వరాండాలో పడక కుర్చీలో నడుం వాల్చి విశ్రాంతి తీసుకుంటున్నాడు.

రామయ్య సరాసరి ఆయనవద్దకుపోయి 'ఏండోయ్, మీ అమ్మాయిని యీ రోజునుంచయినా కొంచెం అదుపులో పెట్టుకోవడం మీకే మంచిది' అన్నాడు రోషావేశంతో, జారిపోతున్న పంచెముడి సవరించుకుంటూ.

'ఏమిటి కూశావ్? మళ్ళీ కయ్యి చెప్తాను, నీ సంగతి? అంటూ సుబ్బారావు గభాలున లేవబోయి, చేతుల పట్టు తప్పి - అలాగే పడక కుర్చీలో కూలపడిపోయాడు.

'కూతలేమిటయ్యా, నీ కూతురు రాసిన యీ గీతలు చూడు కాస్త' అంటూ రామయ్య తన చేతిలోనున్న ఉత్తరాన్ని సుబ్బారావు ముఖంమీద పడేటట్లు విసిరికొట్టాడు.

సుబ్బారావు కూతురు రాతలనగానే, కుదేలైపోయి ఆ ఉత్తరాన్ని నోరు విప్పకుండా చదివి చూచి, 'క్షమించండి. నేనవతల కనుక్కొంటాను, ప్రస్తుతానికి మీరు



✲

శాంతికళా ఫిలింసువారి

"శాంతి"లో

అంజలీదేవి - చలం

✲

వెళ్ళొచ్చు-' అన్నాడు అవమాన భారంతో తలవంచు కుంటూ.

రామయ్య యింకా వాళ్ళ గుమ్మం దాటకముందే సుబ్బారావు కూతురిని పిలిచి, ఆమె ఆ ఉత్తరం సంగతి తనకేమీ తెలియదు మొర్రోఅంటున్నా జుట్టు పట్టుకుని వంగదీసి - నోటి కొచ్చినట్లు తిట్టుతూ, కొట్ట నారంభించాడు.

రామయ్య మళ్ళీ రూంలోకి వచ్చేసరికి రాజు రావడం కనపించింది. అతన్ని చూడగానే రామయ్యలో తగ్గుముఖం పడ్తున్న ఉగ్ర నరసింహమూర్తి మళ్ళీ విజృంభించ సాగింది.

అదిచూచి తెల్లబోతూ. 'ఏమైంది నాన్నా?' అన్నాడు మెల్లగా రాజు.

'ఏమీకాదులే యింక, కానీ, యిదొక్కటేనా నీకిలా ఉత్తరాలు రాస్తున్నదీ? ఇంకా ఎవరైనా వున్నారా? అదిచెప్పు ముందు' అని గర్జించాడు రామయ్య.

'ఏమిటి నాన్నా, నువ్వనేదీ?' అన్నాడు. మరింత విస్మయంతో రాజు.

'ముందేమిటో చెప్పు' అంటూ రామయ్య తనకి పుస్తకంలో దొరికిన-ఎదురింటి కమల రాజుకి రాసినట్లున్న ప్రేమ లేఖని అతనికి చూపించాడు హుంకరిస్తూనే.

'ఇదా! నీ కెక్కడ దొరికిందీ? ఇది ఆ అమ్మాయి రాసిందికాదు నాన్నా! సర్దాకి నేనే రాసుకున్నాను నాన్నా!...' అని నీళ్ళు నమలాడు రాజు.

'ఆఁ! రాజు నిజంగానా? అరి నీ' అంటూనే రామయ్య ఎదురింటివైపు పరుగెత్తాడు. రాజు తండ్రి పోయినవైపే చూస్తూ, బుర్ర గోక్కుంటూ నిలబడి పోయాడు.




SEENU & CO., 28.K. TANDAVARAYA GRAMANI ST. MADRAS-21.
GRAMS: "ORCAS" (ESTD 1946) PHONE 55357.
BRANCH: SINGAPORE-8 (CEYLON) AGENTS: N.C.M. STORES 82, MAIN ST. COLOMBO-11.
(ADVT. PERMITTED UNDER G.O.MS. NO 1121 HEALTH.)